విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:170 | volume: 1, Issue:170 | ఆదివారం 18 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## గ్రామీణ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి క్రీడాకారుల తీర్చిదిద్దడమే లక్ష్యం



- సీఎం కప్ 2025 రెండో ఎడిషన్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి...
- మహబూబ్‌నగర్‌లో ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో ఆవిష్కరణ...
- 46 క్రీడల్లో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ పోటీలు...

**మహబూబ్‌నగర్, జనవరి 17 :** తెలంగాణ క్రీడా విజన్ 2036కు అనుగుణంగా గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా రెండో ఎడిషన్ సీఎం కప్ 2025ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో ఈ కప్, అధికారిక బ్రోచర్, టీషర్ట్‌ను సీఎం ఆవిష్కరించారు.సీఎం కప్ 2025ను మొత్తం 46 క్రీడా విభాగాల్లో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో జనవరి 17 నుంచి 22 వరకు, మండల మున్సిపల్ స్థాయిలో జనవరి 28 నుంచి 31 వరకు, శాసనసభ నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 9 నుంచి 12 వరకు, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 20 నుంచి 23 వరకు పోటీలు జరగనున్నాయి.గ్రామీణ, పట్టణ స్థాయిల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యమని సీఎం తెలిపారు. క్రీడాకారులకు ప్రత్యేక డిజిటల్ గుర్తింపు సంఖ్యలు, కృత్రిమ మేధ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక డిజిటల్ వేదిక, క్రీడాకారులతో నిరంతర అనుసంధానం వంటి సాంకేతిక విధానాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. దీనివల్ల పూర్తిస్థాయి పారదర్శకతతో ప్రతి క్రీడాకారుడి ప్రయాణాన్ని పర్యవేక్షించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళా క్రీడలు, దివ్యాంగ క్రీడలకు ప్రోత్సాహం లభిస్తుందని, క్రీడా శాస్త్రం, విద్యతో అనుసంధానమైన శిక్షణ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. తెలంగాణను దేశంలో అగ్రగామి క్రీడా రాష్ట్రంగా నిలపాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన అయ్యన్న, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి: రాంచెందర్ రావు



- సికింద్రాబాద్‌లో విజయ సంకల్ప సమావేశం...
- కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లిస్తోందని ఆరోపణ...
- సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ కార్యకర్తలకు అభినందనలు...

**సికింద్రాబాద్, జనవరి 17 :** సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్స్‌లో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన విజయ సంకల్ప సమావేశంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షులు ఎన్. రాంచెందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 11 ఏళ్లుగా బీఆర్ఎస్ పాలనలోనూ, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ తెలంగాణ ప్రజలు మోసపోతూనే ఉన్నారని తీవ్ర విమర్శలు చేశారు.ప్రత్యేకంగా జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న అమృత్, స్వచ్ఛ భారత్ పథకాల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల నిధులతో, ములుగు విశ్వవిద్యాలయం వంటి అభివృద్ధి వరాలతో రాష్ట్రాన్ని ఆదుకుంటుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని స్పష్టం చేశారు.రానున్న మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్‌ను దృష్టిలో పెట్టుకుని బీజేపీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని రాంచెందర్ రావు పిలుపునిచ్చారు. ప్రతి వార్డు, ప్రతి మున్సిపాలిటీలో బీజేపీ బలంగా ముందుకు వెళ్లేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పరిమిత స్థానాల్లో పోటీ చేసి విజయాలు సాధించిన బీజేపీ కార్యకర్తలను ఆయన అభినందించారు. ఈ విజయాలు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి శుభసూచకమని పేర్కొంటూ, తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పశ్చిమ బెంగాల్‌లో జనాభా సమతుల్యత దెబ్బతింటోంది: ప్రధాని మోదీ





**న్యూఢిల్లీ, జనవరి 17 :** పశ్చిమ బెంగాల్‌లో అనేక ప్రాంతాల్లో జనాభా సమతుల్యత తీవ్రంగా దెబ్బతింటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలతో మాట్లాడినప్పుడు, రోజువారీ మాట్లాడే భాషలో కూడా మార్పులు వస్తున్నాయని వారు తనకు చెబుతున్నారని అన్నారు.చాలా ప్రాంతాల్లో భాష, ఉపభాషల మధ్య తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. ఇది కేవలం సాంస్కృతిక మార్పు మాత్రమే కాకుండా, రాష్ట్రంలో జరుగుతున్న లోతైన జనసాంఖ్యిక మార్పులకు సంకేతమని వ్యాఖ్యానించారు.చొరబాటుదారుల సంఖ్య పెరుగుతున్న కారణంగా పశ్చిమ బెంగాల్‌లోని అనేక ప్రాంతాల్లో అల్లర్లు మొదలయ్యాయని ప్రధాని ఆరోపించారు. ముఖ్యంగా మాల్దా, ముర్షిదాబాద్ వంటి ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారిందని తెలిపారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు, సామాజిక సమతుల్యతను కాపాడాల్సిన బాధ్యత పాలకులదేనని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రజల భద్రత, సాంస్కృతిక స్వరూపాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు.

## సింగపూర్ చేరుకున్న భారత నౌకాదళ తొలి శిక్షణా దళం

- చాంగీ నావల్ బేస్‌లో నౌకల రాక...
- దక్షిణ తూర్పు హిందూ మహాసముద్ర ప్రాంతంలో శిక్షణా మోహరింపు...
- నౌకాదళ శిక్షణలో భాగంగా అంతర్జాతీయ ప్రయాణం...



**సింగపూర్, జనవరి 17 :** భారత నౌకాదళానికి చెందిన తొలి శిక్షణా దళం జనవరి 15న సింగపూర్‌లోని చాంగీ నావల్ బేస్‌కు చేరుకుంది. ఈ శిక్షణా దళంలో ఐఎన్ఎస్ తిర్, ఐఎన్ఎస్ శార్దుల్, ఐఎన్ఎస్ సుజాత నౌకలతో పాటు భారత తీర రక్షక దళానికి చెందిన ఐసీజీఎస్ సారథి నౌక ఉన్నాయి.దక్షిణ తూర్పు హిందూ మహాసముద్ర ప్రాంతంలో శిక్షణా మోహరింపులో భాగంగా ఈ దళం సముద్ర ప్రయాణం చేపట్టింది. యువ నావికాధికారులకు సముద్ర ప్రయాణ అనుభవం, నావిగేషన్ నైపుణ్యాలు, సముద్ర భద్రతపై ప్రాయోగిక శిక్షణ అందించడం ఈ మోహరింపుకు ప్రధాన ఉద్దేశ్యం.ఈ శిక్షణా ప్రయాణం ద్వారా ప్రాంతీయ సముద్ర భద్రతకు భారత నౌకాదళం కట్టుబాటును మరింత బలపరుస్తోంది. ఇతర దేశాల నౌకాదళాలతో పరస్పర అవగాహన, సహకారాన్ని పెంపొందించుకోవడం కూడా ఈ మోహరింపులో కీలక అంశంగా ఉంది.హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, భద్రతను పరిరక్షించడంలో భారత నౌకాదళం పోషిస్తున్న పాత్రను ఈ శిక్షణా దళం మోహరింపు స్పష్టంగా ప్రతిబింబిస్తోంది.

## కొడంగల్‌లో కాంగ్రెస్‌కు షాక్



- **బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు...**
- **కేటీఆర్ సమక్షంలో పార్టీలోకి నాయకులు, కార్యకర్తలు...**
- **మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు...**

**కొడంగల్, జనవరి 17 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, కొడంగల్ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం నుంచి సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.పార్టీలోకి చేరిన వారికి కేటీఆర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ విధానాలు, నాయకత్వం పట్ల విశ్వాసంతోనే ప్రజలు పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు. కొడంగల్‌లో బీఆర్ఎస్ బలపడుతుండటం, కాంగ్రెస్ నుంచి వరుసగా చేరికలు జరుగుతుండటంతో రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని పార్టీ నేతలు తెలిపారు.

## భాగీరథపురంలో నీటి కలుషిత ఘటన
### బాధిత కుటుంబాలను పరామర్శించిన రాహుల్ గాంధీ



**ఇండోర్, జనవరి 17 :** మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లోని భాగీరథపురంలో చోటుచేసుకున్న భయానక నీటి కలుషిత ఘటనలో బాధితులైన కుటుంబాలను లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పరామర్శించారు. ఈ ఘటనలో తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి ఇళ్లకు వెళ్లి, వారి వేదనను స్వయంగా వినిపించుకున్నారు.బాధిత కుటుంబాలతో మమేకమై మాట్లాడిన రాహుల్ గాంధీ, వారి దుఃఖాన్ని పంచుకున్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బాధితుల స్వరం ఎప్పటికీ మౌనమయ్యేలా చేయబోమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ఇది కేవలం ఒక దుర్ఘటన మాత్రమే కాదని, స్పష్టమైన పాలనా వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు.బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగే వరకు, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రతి బాధిత కుటుంబానికి న్యాయం, బాధ్యత, గౌరవం కల్పించేందుకు తాము అచంచలంగా నిలబడతామని తెలిపారు.

## పురుషులకు సైతం ఫ్రీ బస్ ప్రయాణం...

**.- మహిళలకు నెలకు రూ.2,000 ఆర్థిక సహాయం...**

**- ఉచిత ప్రయాణం, గృహాలు, ఉపాధి హామీపై కీలక హామీలు...**



చెన్నై, జనవరి 17 : తమిళనాడులో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్నాడీఎంకే పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ మేనిఫెస్టోలో మహిళలతో పాటు పురుషులకు కూడా సిటీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని పార్టీ ప్రకటించడం రాజకీయంగా విశేష చర్చకు దారి తీసింది.మహిళల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ప్రతి మహిళకు నెలకు రూ.2,000 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలతో పరిమితం చేయకుండా పురుషులకు కూడా వర్తింపజేస్తామని పేర్కొంది.అమ్మ టూ వీలర్ పథకం కింద ఐదు లక్షల మందికి ద్విచక్ర వాహనాల కొనుగోలుపై రూ.25,000 సబ్సిడీ అందిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో భూమి ఉన్న లబ్ధిదారులకు కాంక్రీట్ ఇండ్ల నిర్మాణం చేపడతామని తెలిపింది.ఉపాధి హామీ పథకంలో పని దినాలను 100 రోజుల నుంచి 150 రోజులకు పెంచుతామని హామీ ఇచ్చింది. తమిళనాడులో సంక్షేమం, ఉపాధి, రవాణా రంగాల్లో ప్రజలకు మరింత మేలు చేసే విధంగా తమ పాలన సాగుతుందని ఏఐడీఎంకే పార్టీ స్పష్టం చేసింది.

## నారాయణ పల్లెలో ఆంజనేయ స్వామి టెంపుల్ కట్టిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) జనవరి 17** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం న్యావనంది గ్రామ పంచాయతీ నారాయణపల్లె గ్రామ పెద్దలు టెంపుల్ కమిటీ సభ్యులు ఆంజనేయ స్వామి టెంపుల్ కు 500000 యాభై లక్షల రూపాయలు తో మంజూరు అయినా పనులను తొందర గా టెండర్ ప్రక్రియ మొదలు పెట్టి పనులను మొదలు పెట్టాలని ఎంమ్మెల్యే భూపతిరెడ్డి గారిని నారాయణపల్లె గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు కోరడం జరిగింది. దానికి అనుకూలంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్పందించి త్వరగా పనులు ప్రారంభించేల చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా...



**చిన్న శంకరంపేట జనవరి 17 ( మన వార్త (ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ చంద్రశేఖర్ పరిశీలించారు అంగన్వాడి కేంద్రంలోని పలు సమస్యలను అంగన్వాడీ టీచర్ మాలతి సూపర్వైజర్ అంజమ్మలు ఆయన దృష్టి తీసుకుపోయారు, అంగన్వాడి కేంద్రం శిథిలావస్థలో ఉన్నదని అదేవిధంగా విద్యుత్తు సమస్య కూడా ఉన్నదని సర్పంచ్ చంద్రశేఖర్ కు సూచించారు స్పందించిన సర్పంచ్ చంద్రశేఖర్ అంగన్వాడి కేంద్రానికి కావలసిన సదుపాయాలు అన్నింటిని కూడా చేపిస్తానని విద్యుత్ సమస్య భవన సమస్యలను కూడా రెండు రోజుల్లో పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ ఉప సర్పంచ్ భానుప్రసాద్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ వార్డు సభ్యులు పోగుల రాజు, ఆకాష్ గౌడ్, ఆలూరి రవి, లావణ్య, శ్యామల, తోపాటు గోపాల్, ఎల్లం, మణిదీప్, బలరాం, వెంకటరాములు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ వితరణ



**పెబ్బేరు.జనవరి 17 (మనవార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలంలోని యాపర్లప్రాథమిక పాఠశాలకు ,గ్రామ పెద్ద శ్రీ సూదిని నరేందర్ రెడ్డి పాఠశాల పట్ల మక్కువచే ప్రింటర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొళ్ళు హుస్సేన్ యాదవ్ ,గ్రామ సర్పంచ్ స్వరాజ్యం చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్య క్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ధన్యవాదములు తెలియజేశారు.

## ధూప దీప నైవేద్య పథకం పై దుష్ప్రచారం మానుకోవాలి

**-వనపర్తి జిల్లా అధ్యక్షులు పివి లక్ష్మీకాంత చార్యులు...**

**పెబ్బేరు.జనవరి 17 (మనవార్త ప్రతినిధి)** ధూప దీప నైవేద్య పథకం తో పాటు అర్చకుల పై పలువురు చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని ధూప దీప నైవేద్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరుట్ల మాధవమూర్తి ఒక ప్రకటన లో అన్నారు. కొందరు అర్చకులు పెద్దమనుషులుగా ప్రచారం



చేసుకుంటూ వారి ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తూ దేవాదాయ కార్యాలయం పై పెత్తనం చేయాలనుకుంటున్నారన్నారు. నిరంతరం వారి పబ్బం గడుపుకోవడం కొరకు ధూప దీప నైవేద్య పథకం పై దుష్ప్రచారం చేయడం జరుగుతున్నదని, ప్రభుత్వం వారి ఆరోపణలు నిగ్గుతెల్చాలని సోషల్ అడిట్ కు ఆదేశించడాన్ని ధూప దీప నైవేద్య సంఘం స్వాగతిస్తున్నదని అన్నారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం పై అధ్యక్ష కార్యవర్గం పై అసత్య ఆరోపణలు చేసే వారిపై సంఘం అంతే దురుసుగా ప్రవర్తిస్తుందని హెచ్చరించారు.ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ ప్రజలు పాలకులు బాగుండాలని ప్రభుత్వం ద్వారా అర్చక సంక్షేమం జరిగి అర్చక కుటుంబాలు బాగుండాలనే ఉద్దేశంతో కీ శే గంగు భానుమూర్తి ఆలోచనతో సంఘం ఆవిర్భవించిందని,తెలంగాణ ప్రజల క్షేమం కొరకు ధూప దీప నైవేద్య అర్చకుల సహకారంతో ప్రతి సంవత్సరం సంఘం ద్వారా యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహిస్తామని లోకాః సమస్తా సుఖినో భవంతు అన్న వేదసూక్తిని ఆధారంగా చేసుకొని సంఘం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.కరోనా సమయం లో కూడా తెలంగాణ ప్రజాక్షేమం కోరి ప్రభుత్వానికి అండగా సీఎం సహాయ నిధి కి హితోధికంగా సహాయం చేసిన పెద్ద మనస్సు ధూప దీప నైవేద్య అర్చకులదని, గ్రామీణ ప్రాంతాలలో దేవాలయ వ్యవస్త ను కాపాడటం కొరకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ డిడిఎన్ అర్చకులకు ఉద్యోగ భద్రత వేతన పెంపుదల చేస్తుందనే విశ్వాసం అర్చకులకు ఉన్నదని అన్నారు. డిడిఎన్ అర్చకులు ప్రభుత్వానికి అనుకూలంగా సమాజంలో మంచిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సమాజం డిడియన్ అర్చకులకు సహకారంగా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో అర్చక వ్యవస్థను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లోని ప్రాచీన ఆలయాల ద్వారా సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుతున్న ధూప దీప నైవేద్య సంఘం అర్చకుల పై ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు.

## శనివారం సెలవుతో కిటకిటలాడిన రామాలయం



**భద్రాచలం. జనవరి 17. ( మన వార్త ప్రతినిధి ).**సంక్రాంతి సెలవులు ముగుస్తునందున మరియు వారంతం కావడంతో శనివారం , ప్రసిద్ధ భద్రాచలం రామాలయలో భక్తుల తరలిరాక వెల్లివిరిసింది. ఉదయం ప్రారంభం నుంచే వందలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి, శ్రీ సీతారామచంద్ర స్వామివారి దర్శనానికి బారులు తీరారు. సంక్రాంతి సెలవుల తర్వాత ఈ శనివారం సెలవు దొరకడం, అనేక మంది యాత్రికులు ఈ సందర్భాన్ని దైవదర్శనానికి వినియోగించుకున్నారు. పాపికొండల విహారయాత్రకు వచ్చిన యాత్రికులు కూడా భద్రాచలం రామాలయాన్ని సందర్శించారు. ఈ రోజు నిర్వహించబడిన నిత్య కల్యాణ మహోత్సవం సమయంలో,



అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయం మొత్తం భక్తి, ఉత్సవ వాతావరణంతో నిండిపోయింది. వేలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ సజావుగా నిర్వహించబడింది. భక్తుల సౌకర్యార్థం దర్శన క్యూల ఏర్పాటు, సరిపడిన తాగునీరు, సదుపాయాలు తదితర ఏర్పాట్లను ఆలయ అధికారులు సమర్థవంతంగా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి, మరియు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. సంక్రాంతి అనంతరం కూడా రామాలయంలో భక్తుల రద్దీ ఇలా కొనసాగుతుండటం, ఆలయం యొక్క ఆధ్యాత్మిక ఆకర్షణకు తార్కాణంగా నిలుస్తుంది. మాడవీధులు భక్తుల రద్దీతో నిండిపోయినవి.

# అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల మోత

### పర్మిషన్లు లేకుండానే బహుళ అంతస్తుల భవనాలు - భద్రతా నిబంధనలకు తూట్లు..!

- ఐదు అంతస్తుల భవనం నుంచి పడి యువకుడు మృతి-నిర్లక్ష్యానికి బలైన ప్రాణం...
- నిజంగా అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎంత ఎత్తు వరకు ఇచ్చారు..?
- అక్రమ నిర్మాణాలు బహిరంగంగా జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదు..?

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 17 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకీ



పెరిగిపోతున్నాయి. పర్మిషన్లు లేకుండా లేదా ఉన్న అనుమతులను మించి బహుళ అంతస్తుల భవనాలు, భారీ ఇనుప షెడ్లు నిర్మించడం సాధారణ వ్యవహారంగా మారింది. నివాస కాలనీల మధ్యలోనే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.**భద్రతా నిబంధనలకు తూట్లు...**అక్రమ నిర్మాణాల్లో భద్రతా నిబంధనలు పూర్తిగా విస్మరించబడుతున్నాయి. కార్మికుల రక్షణకు తప్పనిసరిగా ఉండాల్సిన సేఫ్టీ హెల్మెట్లు,సేఫ్టీ బెల్టులు,రక్షణ నెట్‌లు,రైలింగులు ఏవీ ఏర్పాటు చేయకుండానే పనులు కొనసాగుతున్నాయి. ఈ నిర్లక్ష్యమే చివరకు ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విషాదకర ఘటన ,యువకుడి మృతి...ఇలాంటి అక్రమ, నిర్లక్ష్య నిర్మాణాలే చివరకు అమాయకుల ప్రాణాలను బలితీసుకుంటున్నాయనే విషాదకర ఘటన అల్వాల్‌లో చోటుచేసుకుంది. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ ఎన్‌క్లేవ్, శివాలయం కాలనీ, సెయింట్ మైఖేల్ స్కూల్ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఐదు అంతస్తుల భవనం నుంచి పడి ఓ యువకుడు మృతి చెందాడు.పోలీసుల వివరాలు...పోలీసుల వివరాల ప్రకారం, ఒడిశా రాష్ట్రానికి చెందిన భీమా (వయస్సు సుమారు 25–30 సంవత్సరాలు) అనే యువకుడు నిర్మాణ కార్మికుడిగా పని చేస్తూ బుధవారం సాయంత్రం ఐదో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. తీవ్ర గాయాలపాలైన భీమాను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.**పర్మిషన్లపై అనుమానాలు...**ఈ భవనానికి సంబంధించి



జిహెచ్ఎంసి నుంచి నిజంగా అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎంత ఎత్తు వరకు ఇచ్చారు? అన్న అంశాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అల్వాల్ ప్రాంతంలో అనేక భవనాలు నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించుకుంటున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.**191 మచ్చ బొల్లారం డివిజన్‌లో అక్రమ నిర్మాణాల బీభత్సం...**పర్మిషన్ ఒకటి నిర్మాణం మరోటి అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని 191 మచ్చ బొల్లారం డివిజన్, ద్వారకాపురి కాలనీ, అల్వాల్ హిల్స్ రోడ్ నెంబర్ 8 ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు శృతిమించాయి. జిహెచ్ఎంసి నుంచి స్టిల్ + టూ ఫ్లోర్స్ + పెంట్ హౌస్ వరకు మాత్రమే పర్మిషన్ తీసుకుని, దానిని మించి అక్రమంగా



అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.సంజీవరెడ్డి గార్డెన్స్ ఎదురుగా భారీ అక్రమ షెడ్ ఇదే ప్రాంతంలో సంజీవరెడ్డి గార్డెన్స్ ఎదురుగా పర్మిషన్లు లేకుండానే భారీ ఇనుప షెడ్ నిర్మాణం చేపట్టడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. నివాస ప్రాంతంలో, ప్రధాన రహదారి సమీపంలో ఈ తరహా నిర్మాణం వల్ల ప్రజా భద్రతకు ముప్పు,ట్రాఫిక్ అంతరాయం,అగ్ని ప్రమాదాల అవకాశం,శబ్ద, ధూళి కాలుష్యం.తీవ్రంగా పెరుగుతున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి...**నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణాల వల్ల అదనపు అంతస్తుల ఫీజులు, పెనాల్టీలు, డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోతుందని నిపుణులు చెబుతున్నారు. జిహెచ్ఎంసి ఖజానాకు లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు అక్రమ నిర్మాణాలు బహిరంగంగా జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు, ఫీల్డ్ సిబ్బంది ఎందుకు స్పందించడం లేదు?అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?పనులు ఎందుకు నిలిపివేయడం లేదు?ఎవరి ఒత్తిళ్లతో ఈ మౌనం?అన్న ప్రశ్నలకు సమాధానాలు కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.గత డిప్యూటీ కమిషనర్ పాత్రపై అనుమానాలు...అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో గతంలో విధులు నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఇలాంటి భద్రతా నిబంధనలు పాటించని నిర్మాణాలకు ఎలా అనుమతులు మంజూరు చేశారన్న అంశం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తోంది.**నిర్మాణ అనుమతుల సమయంలో...**సైట్ ఇన్‌స్పెక్షన్ జరిగిందా?భద్రతా ప్రమాణాలపై నివేదికలు తీసుకున్నారా?భవన ఎత్తు, వినియోగం, కార్మికుల రక్షణపై సరైన పరిశీలన జరిగిందా?అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయఅప్పట్లో తీసుకున్న నిర్ణయాలే నేడు ప్రాణ నష్టాలకు, ప్రభుత్వ ఆదాయ నష్టానికి కారణమవుతున్నాయేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజల డిమాండ్...ద్వారకాపురి కాలనీ, మచ్చ బొల్లారం ప్రాంత ప్రజలు జిహెచ్ఎంసి ఉన్నతాధికారులను కోరుతూ.అనుమతులను మించి నిర్మించిన భవనాలపై తక్షణ తనిఖీలు,అక్రమ షెడ్‌ను వెంటనే తొలగింపు,బాధ్యులైన బిల్డర్లు, అధికారులపై కఠిన చర్యలు,భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా శాశ్వత పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ప్రజా ఉద్యమానికి దిగుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపకపోతే మరిన్ని అమాయక ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనను విజయవంతం చెయ్యాలి



**ములుగు జిల్లా జనవరి17 మన వార్త ప్రతినిధి** నాయకులు,కార్యకర్తలు ముందస్తుగా అధిక సంఖ్యలో మేడారం చేరుకోవాలి రేవంత్ రెడ్డి గారి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముఖ్య నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి ఈనెల 18 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనకు ములుగు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి చెన్నోజు సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి మేడారం పర్యటన నేపథ్యంలో జిల్లాలోని నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ముందస్తుగా మేడారం చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అందుకు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అంతా తమ తమ మండలాల నుంచి అధిక సంఖ్యలో జన సమీకరణ నిమిత్తం ప్రత్యేక తీసుకోవాలని సూచించారు. 18వ తేదీన ముఖ్యమంత్రి మేడారం వనదేవతలైన సమ్మక్క సారలమ్మలను దర్శనం చేసుకొని సాయంత్రం 5 గంటలకు మేడారం లో నిర్వహించతలపెట్టిన కార్యకర్తల సమావేశానికి హాజరు కానున్నారు. కావున, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 4 గంటల వరకే సమావేశ ప్రాంగణానికి చేరుకోవాలని కోరారు. ప్రతి మండలంలో ఇద్దరు చొప్పున ఇన్చార్జిలు అందుబాటులో ఉంటారని ఇంచార్జిలా సూచనలతో అందరూ ముందస్తుగా మేడారం చేరుకోవాలని కోరారు.

## వేయి రీల్స్ నిషేధిత చైనీస్ మాంజా స్వాధీనం




**-ఇద్దరిపై కేసు నమోదు...**

**జహీరాబాద్, జనవరి 17 (మన వార్త):** లక్ష రూపాయల విలువ చేసే వేయి రీల్స్ నిషేధిత చైనీస్ మాంజా ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ యస్ శివలింగం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాలలో నిషేధిత చైనీస్ మాంజా ద్వారా ప్రాణాంతక ప్రమాదాలు జరుగుతున్న కారణంగా, గతవారం రోజులుగా నిషేధిత చైనీస్ మాంజా అమ్మినా, వాడినా చట్ట పరమైన చర్యలు ఉంటాయని జహీరాబాద్ పోలీస్ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తూ ఉన్నారు. అందులో భాగంగా గురువారం తనిఖీలు చేస్తూ జహీరాబాద్ పట్టణం లోని గడి మహల్లా లోని ఓ గోదాం నుండి లక్ష రూపాయల విలువ చేసే వేయి (1000) చైనీస్ మాంజా రీల్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యస్ శివలింగం ఆధ్వర్యంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చైనీస్ మాంజా ను గోదాంలో నిలువ ఉంచిన నిదితులు అజీమ్ పై, అతడి తమ్ముడి పై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఇకముందు కూడా నిషేధిత చైనీస్ మాంజా ను అమ్మినా, నిల్వ ఉంచినా, వినియోగించిన చట్ట పరమైన చర్యలు ఉంటాయని సీఐ శివలింగం హెచ్చరించారు.

## గాలిపటం సంబరాల్లో విద్యుత్తు షాక్ తో తీవ్రగాయాలు



**జహీరాబాద్, జనవరి 17 (మన వార్త):** సంక్రాంతి పండుగ సంబరాల్లో ఇద్దరు యువకులకు విద్యుత్తు షాకు తగిలి తీవ్ర గాయాలపాలై ఆసుపత్రి లో చేరారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిది బాబుమోహన్ కాలనీ లో కొందరు యువకులు ఓ ఇంటిపై ఎక్కి గాలిపటం సంబరాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంలో ఆ ఇంటి పై నుండి వెళు తున్న 33 కేవీ విద్యుత్తు లైను నుండి నీరజ్ (23), మనోజ్ (22) అనే ఇద్దరు యువకులకు విద్యుత్తు షాకు తగిలి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స మాత్రం చేశారు. విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్ క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. విద్యుత్తు షాకు కు గురి అయిన యువకులు బీహార్ ప్రాంతం నుండి వచ్చి, జహీరాబాద్ పట్టణ బాబు మోహన్ కాలనీ లో నివాసం ఉంటూ, ఆయా ప్రైవేటు పరిశ్రమల్లో కాంట్రాక్టర్ల వద్ద కూలి పని చేస్తూ జీవిస్తున్నారు. ఇట్టి సంఘటనపై జహీరాబాద్ పట్టణ ఎస్ఐ 2 ఎ శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## పండుగ పూట నీటి కష్టాలు తీర్చిన నామా రవికిరణ్



**జహీరాబాద్, జనవరి 17 (మన వార్త):** కాలనీ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు చెప్పడానికి వెళ్ళి, వారి నీటి కష్టాలు తీర్చాడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాజా మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్ గుప్తా. గత కొంత కాలంగా నీటి కష్టాలు ఎదుర్కొంటున్న బాబు మోహన కాలనీ లో బోరు వేయించి సంక్రాంతి కనుమ పండుగ కానుకగా ప్రకటించి స్థానిక కాలనీ ప్రజల్లో ఆనందాన్ని నింపాడు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిది బాబు మోహన్ కాలనీలో ఉన్న ఒకే ఒక్క బోరుతో ఇబ్బంది పడుతున్న ప్రజలు, మరొక బోరు వేయించాలని పండుగ శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన నామా రవికిరణ్ ను కాలనీ ప్రజలు కోరారు. సమస్యను విన్న వెంటనే స్పందించిన రవికిరణ్ అప్పుడే బోరు మోటారు తెప్పించి బోరు బావిని తవ్వించారు. దీనితో కాలనీ ప్రజల ఆనందం వ్యక్తం చేశారు. ఒకవైపు పండుగ ఆనందం మరో పక్క నీటి కష్టం తీరడంతో కాలనీ ప్రజలు రవికిరణ్ ను నిజమైన ప్రజా నాయకునిగా అభివర్ణిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. సమస్య ఎక్కడ ఉన్నా, విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేసుకుని తనతో అయిన సహాయ సహకారాలు అందించే మనస్తత్వం గల నాయకుడు రవికిరణ్ అని స్థానికులు చెప్పుకుంటున్నారు.

## మచ్చ బొల్లారం మార్కెట్‌లో ఎస్ బి ఐ ఏటీఎం దుస్థితి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 17 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని 191 డివిజన్ మచ్చ బొల్లారం మార్కెట్ ప్రాంతంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ) ఏటీఎం దుస్థితి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఏటీఎంలోకి వెళ్తే తీవ్రమైన దుర్వాసన రావడంతో లోపల నిలబడలేని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు సరైన మెయింటెనెన్స్ లేకపోవడంతో ఏటీఎం మెషిన్ తరచూ పనిచేయకపోవడం వల్ల వినియోగదారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. దుర్వాసనతో లోపలికి వెళ్లలేని పరిస్థితి ఏటీఎం కేంద్రంలో శుభ్రత పూర్తిగా లోపించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెత్త, మూత్ర దుర్వాసనతో పాటు గాలి ప్రసరణ కూడా సరిగా లేకపోవడంతో ఏటీఎంలోకి వెళ్లగానే ఊపిరాడని పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, లోపలికి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. పనిచేయని మెషిన్‌తో అవస్థలు దుర్వాసన ఒకవైపు అయితే, మెషిన్ పనిచేయకపోవడం మరోవైపు సమస్యగా మారింది. నగదు తీసుకోవడానికి వచ్చిన ప్రజలు "Out of Service","Temporarily Unavailable"అనే మెసేజ్‌లను చూసి నిరాశ చెందుతున్నారు. కొందరు గంటల తరబడి వేచి చూసినా ప్రయోజనం లేకుండా వెనుదిరుగుతున్నారు. మార్కెట్ ప్రాంతంలో నగదు కొరత మచ్చ బొల్లారం మార్కెట్ ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతం. చిన్న వ్యాపారులు, కూలీలు, రోజువారీ లావాదేవీల కోసం ఎక్కువగా ఈ ఏటీఎంపై ఆధారపడతారు. ఇలాంటి కీలక ప్రాంతంలో ఏటీఎం పనిచేయకపోవడం వల్ల నగదు కొరత ఏర్పడి వ్యాపారాలు కూడా ప్రభావితమవుతున్నాయని వ్యాపారులు వాపోతున్నారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు ఏటీఎం నిర్వహణకు బాధ్యత వహించాల్సిన ఎస్బిఐ అధికారులు సరైన పర్యవేక్షణ చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. శుభ్రత, భద్రత, మెషిన్ పనితీరు వంటి మౌలిక అంశాలపైనా దృష్టి పెట్టకపోవడం ప్రజల అసహనానికి కారణమవుతోంది. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ మచ్చ బొల్లారం ప్రాంత వాసులు, వ్యాపారులు ఎస్బిఐ ఉన్నతాధికారులను కోరుతూ ఏటీఎం కేంద్రాన్ని వెంటనే శుభ్రం చేయాలని, మెషిన్ మరమ్మతులు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని, క్రమం తప్పకుండా మెయింటెనెన్స్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## తహసీల్దార్, పురపాలక లో అరైవ్ అలైవ్



**జహీరాబాద్, జనవరి 17 (మన వార్త):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ తహసీల్దార్, పురపాలక సంఘం (మున్సిపల్) కార్యాలయాల ఆవరణలో స్థానిక పోలీస్ అధికారులు అరైవ్ అలైవ్ (సురక్షితం) కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ దశరథ్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ అధ్యక్షతన జరిగిన విడి విడి కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ యస్ శివలింగం పాల్గొని రోడ్డు భద్రత పై పలు సూచనలు చేశారు. వాహనాలు నడిపే సమయాల్లో రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, ద్విచక్రవాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, కారు చోదకులు సిట్ బెల్ట్ ధరించాలని సూచించారు. పాదచారులు కూడా రోడ్డు పై వెళుతున్నప్పుడు, రోడ్డు దాటుతున్నప్పుడు వాహనాల రాకపోకలను గమనిస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేసుకోవాలని, నిర్లక్ష్యంగా వాహనాలు (డ్రైవింగ్) నడిపి ప్రమాదాల బారిన పడవద్దని హెచ్చరించారు. అనంతరం రోడ్డు నిబంధనలపై ప్రమాణం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కకు అంత్యక్రియలు



**మల్యాల, జనవరి 17 (మన వార్త ప్రతినిధి)** ఎంతో అపురూపంగా పెంచుకున్న ఓ శునకం మృతి చెందడంతో అంత్యక్రియలు నిర్వహించిన ఘటన మల్యాల మండలంలో చోటుచేసుకుంది. కాగా, మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్, ఎస్సీ కాలనీలో శుక్రవారం రాత్రి తాళ్ల నరేందర్ కు చెందిన పెంపుడు శునకం ( టామీ) మృతి చెందింది. గత 15 సంవత్సరాల నుంచి ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న శునకం మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. దీంతో శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించి ఆ శునకానికి కన్నీటి వీడ్కోలు పలికారు.

## గుగ్గిళ్ల గ్రామంలో గోపాలమిత్ర ఉచిత పశువైద్య శిబిరం



**బెజ్జంకి,జనవరి 17(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో, శనివారం గోపాలమిత్ర ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య, ఉపసర్పంచ్ దుగ్యాని లావణ్య-మొండయ్య, పశువైద్యురాలు డాక్టర్ హరిత, గోపాలమిత్ర పర్యవేక్షకులు ఎం.డి. షాదుల్లా హాజరై, పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పాడి పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులకు ఉచిత చికిత్సలు అందించడంతో పాటు, లేగ దూడలకు నట్టల నివారణ మందులను త్రాగిపించారు. ఈ సందర్భంగా పశు వైద్యులు డాక్టర్. హరిత మాట్లాడుతూ, పాడి పశువులకు పచ్చిమేత, దాణా, ఎండు మేతలను సమీకృతంగా అందిస్తూ సరైన పోషణ అందించినట్లయితే పశువులు క్రమం తప్పకుండా చూడి నిలిచి, పాల దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొంకటి కుమార్, కొంకటి సంపత్, పంచాయితీ కార్యదర్శి కొంపెల్లి వంశీధర్, గోపాలమిత్రులు బొడిగే సత్తయ్య, వరాల లక్ష్మయ్య, నిషాని భూపతి, సంపత్ రాజిరెడ్డి, కొంకటి రాజయ్య, మైల బాలయ్య, నంగునూరి రాజయ్య, ర్యాకం సత్తయ్య, నవీన్ మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయానికి వాటర్ డిస్పెన్సర్ వితరణ...

**-గ్రామసభలు,కార్యాలయానికి వచ్చే ప్రజలు,కార్మికులకు త్రాగునీటి సౌకర్యం...**

**ఇల్లంతకుంట,జనవరి 17 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చే



ప్రజలు,గ్రామసభలకు హాజరయ్యే గ్రామస్తులు,అలాగే ప్రతిరోజూ కార్యాలయంలో విధులు నిర్వహించే గ్రామపంచాయతీ కార్మికుల త్రాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని శనివారం గ్రామ గర్రెపెల్లి కిషన్ సరోజన వారు గ్రామ పంచాయతీకి వాటర్ డిస్పెన్సర్‌ను వితరణ చేశారు. ఈ డిస్పెన్సర్ ద్వారా చల్లని,వేడి త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి రావడంతో కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికీ ఉపశమనం కలగనుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ళ విజయ్,పంచాయతీ కార్యదర్శి తిరుపతి,వార్డు సభ్యులు మందాల నరేందర్,బోయిని రుచిత రంజిత్,ఎరవెల్లి వెన్నెల ఆంజనేయులు,లింగంపల్లి నాగరాజు,మల్లమారి మధు పాల్గొని దాతను అభినందించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టడం అభినందనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ నగర్ కాలనీలో ప్రజా భద్రతకు భరోసా



**-గ్రౌండ్ లెవల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను హై లెవల్‌కు మార్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు...**

**-హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన కౌకూర్ వాసులు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 17 మన వార్త :** భారత్ నగర్ కాలనీ, కౌకూర్ ప్రాంత వాసులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావుకి తమ హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. కాలనీలోని చిన్న పిల్లలు, నివాసితులు, రాకపోకలు సాగించే ప్రయాణికులకు తీవ్ర ప్రమాదంగా మారిన గ్రౌండ్ లెవల్‌లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షితమైన హై లెవల్‌కు మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వారు ప్రశంసించారు. ప్రమాదకర స్థితిలో ట్రాన్స్‌ఫార్మర్ భారత్ నగర్ కాలనీలో గత కొంతకాలంగా గ్రౌండ్ లెవల్‌లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రజల భద్రతకు ముప్పుగా మారింది. ముఖ్యంగా చిన్న పిల్లలు ఆడుకునే సమయంలో, వర్షాకాలంలో, రాత్రి వేళల్లో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా పరిష్కారం లభించకపోవడంతో ప్రజలు నిరాశకు గురయ్యారు. సమస్యను దృష్టికి తీసుకెళ్లిన మల్లికార్జున్ ఈ కీలక ప్రజా భద్రత అంశాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను వివరించడంతో పాటు, ఎప్పుడైనా ప్రమాదం జరిగితే భారీ నష్టం జరిగే అవకాశం ఉందని తెలియజేశారు. తక్షణమే స్పందించిన మైనంపల్లి హనుమంత్ రావు సమస్యను సీరియస్‌గా తీసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన దూరదృష్టి, ప్రజల పట్ల ఉన్న బాధ్యత భావన వల్ల ఈ సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభించిందని కాలనీవాసులు పేర్కొన్నారు. యాప్రాల్ విద్యుత్ శాఖ సమర్థవంతమైన చర్యలు మైనంపల్లి హనుమంత్ రావు సూచనలతో యాప్రాల్ విద్యుత్ శాఖ ప్రాధాన్యతతో స్పందించి, గ్రౌండ్ లెవల్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను హై లెవల్‌కు మార్చి పూర్తి భద్రత కల్పించింది. దీంతో చిన్నారులు, నివాసితులు, ప్రయాణికులు నిశ్చింతగా ఉండే పరిస్థితి ఏర్పడిందని తుడిమెల్ల మల్లికార్జున్ తెలిపారు. అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తవడానికి సహకరించిన యాప్రాల్ సెక్షన్ ఏఈ లక్ష్మీ భాయ్,లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, సిబ్బంది కర్నాకర్ రెడ్డి,కాలనీ సభ్యులు శివరాజ్, శ్రీనివాస్ లకు కాలనీవాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల హర్షాతిరేకం కాలనీలో నెలకొన్న భద్రతా సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, అధికారులను సమన్వయం చేస్తూ పరిష్కారం చూపిన మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వం ఆదర్శనీయమని వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని కొనసాగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కొడిమ్యాల మండల కేంద్రంలో ఘనంగా సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

**-ర్యాలీలో పాల్గొన్న పలువురు మండల అధికారులు రాజకీయ నాయకులు...**

**కొడిమ్యాల:జనవరి 17 మన వార్త ప్రతినిధి** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొడిమ్యాల ఆవరణలో శనివారం ఉదయం 11 గంటలకు సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ



ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సూచనలతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సీఎం కప్ సీజన్ 2 టార్చ్ ర్యాలీలో కొడిమ్యాల ఎంపీడీవో, ఎస్సై, ఎంఈఓ లతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ,సీనియర్ క్రీడాకారులు, ఫిజికల్ డైరెక్టర్లు పిఈటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కొడిమ్యాలలోని పురవీధుల గుండా స్కూల్ బ్యాండ్ మేళాలతో భారీ ర్యాలీ చేపట్టారు. అంతకుముందు పాఠశాల ప్రాంగణంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి స్వరూప పచ్చ జెండా ఊపి క్రీడాజ్యోతి ర్యాలీని ఆమె ప్రారంభించారు. అనంతరం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ జగిత్యాల సూపరింటెండెంట్ ఆర్. వెంకటేశం అందించిన క్రీడాజ్యోతిని అందుకున్న ఎంపీడీవో స్వరూప కొంత దూరం పరిగెత్తి ఎస్సై సందీప్ కు అందజేశారు. అనంతరం క్రీడాజ్యోతిని ఎంఈఓ శ్రీనివాస్ అందుకొని గ్రామ ఉపసర్పంచ్ గుర్రం నరసయ్యకు అందించారు. మాజీ ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మి రామ్ నాయక్, కోడిమ్యాల మండల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య లు అందుకొని సీనియర్ క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ స్వరూప మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోనే కొడిమ్యాల మండలం నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె సూచించారు. అంతేకాకుండా క్రీడలు శారీరక దారుఢ్యానికి,మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ఎస్సై సందీప్ మాట్లాడుతూ పోలీసు శాఖ సహాయ సహకారాలు ఎల్లవేళలా క్రీడలకు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప , ఎంఈవో అయిత శ్రీనివాస్ ,ఎస్ఐ సౌదం సందీప్ , ఉప సర్పంచ్ గుర్రం నరసయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీసు సిబ్బంది, క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిచర్యాగడి గ్రామ పొలాల్లో వరుస మంటలు



**జహీరాబాద్, జనవరి 17 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం పిచర్యాగడి గ్రామ పంట పొలాలు వారం రోజులలో రెండుసార్లు తగులబడ్డాయి. వారం క్రితం గ్రామానికి చెందిన గోపాల్ అనే రైతు యొక్క కంది పొలానికి గుర్తు తెలియని వ్యక్తులు అగ్గి పెట్టారు. మళ్ళీ శుక్రవారం రాత్రి పంగల ప్రశాంత్ అనే రైతు పొలానికి అగ్గి పెట్టారు. దీనితో వ్యవసాయ పైప్ లైన్ కాలి బూడిద అయ్యాయి. ఈ ఘటనతో తనకు సుమారు 20 వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని బోతున్నాడు. అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న తమకు ఇలాంటి సంఘటనలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి, విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకుని, నష్టపరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే...

**-జంగారెడ్డిపల్లి శ్రీ రామలింగేశ్వరస్వామి జాతరలో ప్రత్యేక పూజలు...**
**-రాష్ట్ర పీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి మండల సందర్శన...**



**ఇల్లంతకుంట,జనవరి 17 (మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర పీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తొలిసారిగా ఇల్లంతకుంట మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వరస్వామి జాతర సందర్భంగా శనివారం నిర్వహించిన రథోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు,ధర్మకర్తలు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో



స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య,జంగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పండుగ సునీత తిరుపతి,పార్టీ నాయకులు వనుల వెంకటి,ఒగ్గు రమేశ్,మంజుల రమేశ్,రాజు బాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి,రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన స్వాగత కార్యక్రమంలో అనంతారం మాజీ ఎంపీటీసీ పుష్పలత నాగయ్య,జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షులు,మండల మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి




**సిద్దిపేట జిల్లా,జనవరి 17, మన వార్త ప్రతినిధి** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, చెర్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐడీఓసీ), సిద్దిపేటలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన జిల్లాలోని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి మున్సిపాలిటీలో 50 శాతం స్థానాలను మహిళలకు రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. మహిళా రిజర్వేషన్‌లను డ్రా పద్ధతిలో ఆయా పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎల్ఆర్ లో రోడ్డు ప్రమాదాల నివారణ సదస్సు




**జహీరాబాద్, జనవరి 17 (మన వార్త):** రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న మరణాలను గణనీయంగా తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా తెలంగాణా రాష్ట్ర పోలీస్ శాఖ రోడ్డు భద్రత పై అవగాహనా సదస్సులు నిర్వహిస్తుందని జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ అన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో లో భాగంగా శుక్రవారం ఉదయమ్ జహీరాబాద్ డియస్పి సైదా నాయక్ అద్వర్యంలో సిఐ శివలింగం జహీరాబాద్ టౌన్ ఎస్ఐ కె వినయ్ కుమార్ లు పోలీస్ సిబ్బంధి తో కలిసి జహీరాబాద్ ఆర్ఎల్ఆర్ లో సదస్సు నిర్వహించారు. అక్కడి విద్యార్థులకు అరైవ్ అలైవ్ కార్యక్రమం పై అవగాహన కల్పించడంతో పాటు, వ్యాస రచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

## బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో తొలిసారి సీజేరియన్ విజయవంతం



**భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపహాడు. జనవరి 17. (మన వార్త ప్రతినిధి).**బూర్గంపహాడు ప్రభుత్వ ఆసుపత్రి (సీహెచ్సీ)లో తొలిసారిగా సీజేరియన్ శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్స ద్వారా సారపాక గ్రామానికి చెందిన 26 ఏళ్ల బానోత్ మమతకు ఆరోగ్యకరమైన 3 కిలోల మగ శిశువు జన్మించాడు. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముక్కంటేశ్వరరావు మరియు ప్రసూతి & స్త్రీరోగ నిపుణురాలు డాక్టర్ అనూష లక్ష్మి నేతృత్వంలో ఈ శస్త్రచికిత్స నిర్వహించబడింది. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) గా ఉన్న బుర్గంపాడు ఆసుపత్రిని 2022లో 30 పడకల ఆసుపత్రి ( సీహెచ్సీ)గా అభివృద్ధి చేసినప్పటికీ, మౌలిక సదుపాయాల కొరత కారణంగా ప్రధాన శస్త్రచికిత్సలు జరగలేదు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచనలతో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రత్యేక చొరవ తీసుకొని, ఆపరేషన్ థియేటర్ పరికరాలు మరియు అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి తెచ్చారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది నియామకాలు జరగడంతో పాటు 24 గంటల వైద్య సేవలు అందుతున్నాయి. దీంతో ఇప్పుడు సీజేరియన్ వంటి పెద్ద శస్త్రచికిత్సలు కూడా స్థానికంగానే నిర్వహించగలుగుతున్నారు. సుమారు రూ. 2 కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో నూతన ఆసుపత్రి భవనం నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. భవనం పూర్తయితే బూర్గంపాడు పరిసర గ్రామాల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. ఈ విజయానికి గాను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు వైద్య సిబ్బందిని అభినందించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్...



**నార్సింగి జనవరి 17 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండలం జప్తి శివనూర్ గ్రామంలో బొమర్తి మల్లవ్వ అనారోగ్యం తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ రాములు శనివారం బాధిత కుటుంబానికి రూ. 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబాన్ని కి అండగా ఎల్లవేళల మేము ఉంటాం అని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మోడర్న్ కబడ్డీ పోటీలకు అఫీషియల్స్ గా రాజన్న సిరిసిల్ల జిల్లా పీడీలు



**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి 17** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ లో జరుగుతున్న మూడవ జాతీయస్థాయి సీనియర్ మోడల్ కబడ్డీ పోటీలకు రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు దాని నరేష్ మరియు ముస్తాబాద్ మండలం పోతుగల్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తడకల శ్యాంసుందర్, అఫీషియల్స్ గా ఎంపిక అయ్యారు వీరి ఎంపిక పట్ల రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం, సురభి రాధా కిషన్ రావు మరియు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పీఠం బీజేపీదే : అశోక్ గౌడ్



**గజ్వేల్ జనవరి 17 మన వార్త ప్రతినిధి** గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాషాయ జెండా ఎగరడమే లక్ష్యంగా ప్రతి బీజేపీ కార్యకర్త పనిచేస్తున్నారని గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బీజేపీ విజయడంకా మోగడమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛమైన, పారదర్శక పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్ర లో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఉప్పల మధుసూదన్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల మధుసూదన్ బండారి మహేష్ లు మాట్లాడుతూ దేశ ప్రజలంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై బీజేపీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. తెలంగాణలో అధికార సాధనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిల్వర్ జనార్ధన్,పెండ్యాల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప స్వామి,జిల్లా నాయకులు ఏగొండ,ఆలేటి సుమతి,ఆనంద్ గౌడ ,కర్నాల శ్రీనివాస్, మహేష్ చారి,ఐల మహేందర్,వెంకట్రాంరెడ్డి,పవన్ కుమార్,అనిల్ బజరంగ్దళ్,రమేష్,పవన్ కుమార్,కొన్ని రాజశేఖర్ రెడ్డి,లక్ష్మణ్ రెడ్డి, రవి,మహిళా నాయకురాలుమంతూరి మమత, జీడిపల్లి మధు,రాజేశం,మల్లేశం , రాజు, సాయికుమార్, నరసింహులు, రంజిత్ కుమార్, సంజయ్, స్వామి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు



**గజ్వేల్ జనవరి 17 మన వార్త ప్రతినిధి** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా మర్కుక్ కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ ఆధ్వర్యంలో టిఆర్పి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించామని, తీన్మార్ మల్లన్న నిండు నూరేళ్ళ, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ దేవుని కోరుకుంటున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాధికారం రావాలని ఉద్దేశంతో తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించడం జరిగిందని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. బహుజనులకు రాజకీయాల్లో నిజమైన ప్రాతినిధ్యం, అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తెలంగాణ రాజ్యాధికార పార్టీకి కత్తెర గుర్తును కేటాయించడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీదే అధికారంమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల అధ్యక్షులు ఆకుల అనిల్ కుమార్, తుప్పతి శ్వేత, ఉపాధ్యక్షులు తిగుళ్ల కనకయ్య, ప్రధాన కార్యదర్శి సుర్వి బాలకృష్ణ గౌడ్, జనరల్ సెక్రెటరీ దండు ప్రశాంత్, మౌనిక, పేర్ల ముత్యాలు, పేర్ల బాబు, శాతం గారి శివకుమార్, బుర్ర స్వామి, బుర్ర అశోక్, తుప్పతి స్వామి, పుట్ట సురేష్, పుట్ట సాయిలు, సుర్విభద్రయ్య, రమేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి...



**ఇల్లందకుంట,జనవరి17( మన వార్త ప్రతినిధి):**కనగర్తి గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయించాలనీ బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామానికి పలు అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని కోరుతూ, గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు కలిసి కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనగర్తి గ్రామ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన కీలక పనులపై ఈ ప్రతినిధి బృందం మంత్రి దృష్టికి తీసుకువెళ్లింది. దీనికి సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ కుమార్ కనగర్తి గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనగర్తి గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు మట్ట పవన్ రెడ్డి,మట్ట గోపాల్ రెడ్డి,రాజిరెడ్డి, రామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**గజ్వేల్ జనవరి 17, మన వార్త ప్రతినిధి** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి ఆదేశాల మేరకు గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షుడు అందోల్ నరసింహులు ఆత్మ కమిటీ డైరెక్టర్ గజ్వేల్ రామచంద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల రాములు వార్డ్ మెంబర్లు గ్రామ సీనియర్ నాయకులు యూత్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి లబ్ధిదారులకు మంద నాగులు 25 వేల చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఆసరాగా ఉపయోగపడుతుందని అన్నారు ఏ ప్రభుత్వ పథకం అయినా సరే నేరుగా ప్రజల వద్దకే వెళ్లి వారికి అందించే విధంగా సీనియర్ నాయకుల యువత సమక్షం లో ఎలాంటి రాజకీయ ప్రేరేపణ సొంత ఇంటి రాజకీయం కాకుండా సిఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలన లో భాగంగా ఒకరి ఇంటి రాజకీయానికి తావు లేకుండా ప్రజా పాలనే ధ్యేయంగా ముందుకు సాగే ఈ ప్రయత్నం... ఇలాగే కొనసాగించి ఒక ఆదర్శ గ్రామం గా మంచి పాలనతో మును ముందుకు వెళదాం అందరం కలిసి దీనికి అందరూ సహకరించాలి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద నర్సింలు,బాల్ గౌడ్,టేంట్ మల్లేశం, బోయిని రామచంద్రం,బాల్ రాజు గౌడ్, ఆకుల ప్రభాకర్ , వార్డ్ మెంబర్లు ఆర్మల రామచంద్రం కనకరాజు,సంతోష్ బిక్షపతి, బాలయ్య, నరేందర్ రెడ్డి,బాలకిష్ట రేడ్డి కుర్మ బిరయ్య , శ్రీనివాస్ రెడ్డి,కమ్మరి సత్తి, యూత్ అధ్యక్షుడు నరేష్, వైస్ ప్రెసిడెంట్ ఎర్ర కనకరాజు, నరేందర్, రెడ్డి,మంద మనోజ్,అజయ్, కుమార్, కనకరాజు, రాజు, స్వామి సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు ,

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక..



**జమ్మికుంట, జనవరి 17( మన వార్త ప్రతినిధి):**పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) ఆరోవ తరగతి చదువుతున్న పచ్చిమట్ల మేఘ వర్షిని అండర్ 12 కేటగిరి సబ్ జూనియర్ 60 మీటర్ల పరుగుపందెం పోటీలు ఈ నెల 18న అదిలాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీకి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్, పి డి శ్రీలత తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ పచ్చిమట్ల మేఘ వర్షినినీ ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్,మండల విద్యాధికారి హేమలత,పాఠశాల పి.డి. శ్రీలత మరియు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## సిఐటియు రాష్ట్ర 17వ మహాసభలను విజయవంతం చేయండి



**మందమర్రి జనవరి 17 (మన వార్త ప్రతినిధి ):**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర 17వ మహాసభలను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యులు మంద నరసింహారావు, గౌరవ అధ్యక్షులు వద్లకొండ ఐలయ్య లు కోరారు. శనివారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు నాయకులు మాట్లాడుతూ, పట్టణంలో 18, 19వ తేదీలలో సిఐటియు రాష్ట్ర 17వ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు రోజులపాటు నిర్వహించనున్న సిఐటియు మహాసభలను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలలో రాబోయే మూడు సంవత్సరాల కాలంలో సింగరేణి కార్మికుల సమస్యలపై అనుసరించే విధివిధానాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా గుర్తింపు సంఘాలు రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘాలు అయినటువంటి ఏఐటీయూసీ ఐఎన్టియుసి సంఘాలు యాజమాన్యాలతో కుమ్మక్కై కార్మికులను పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 48 సంవత్సరాలుగా కోట్ల రూపాయలు సింగరేణికి బకాయిలు పడ్డదని, వాటిని సింగరేణి యాజమాన్యం వసూలు చేసుకోకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. కార్మికుల సొంతింటి కల సమస్య అలాగే ఉందని, ఇన్కమ్ టాక్స్ సమస్య మొదటికే నిలిచిపోయిందని, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని తెలిపారు. సింగరేణి ఆదాయాన్ని ఫుట్ బాల్ మ్యాచ్ లకు ఇతర రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులకు ఏటీఎం మాదిరిగా ప్రభుత్వం వాడుకుంటుందని అన్నారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తేనే తప్ప సమస్యలు పరిష్కారం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, జడల ప్రవీణ్, నామాని సురేష్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జోరుక వెంకటేష్, అన్ని గనుల పిట్ సెక్రటరీలు సిఐటియు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరాయ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 17, మన వార్త ప్రతినిధి** సింగరాయ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గం కోహెడ మండలంలో గల సింగరాయకొండపై గల సింగరాయ ప్రతాపరుద్ర లక్ష్మీనరసింహస్వామి జాతర ఈనెల 18వ తేదీన ఆదివారం నాడు వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రకృతి ప్రసాదించిన అందమైన కొండల మధ్య కొలువై భక్తుల కొంగుబంగారంగా పిలవబడే లక్ష్మీ నరసింహ స్వామిని ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి మెదక్, హైదరాబాద్ జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, మహారాష్ట్ర నుండి లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు సౌకర్యం, భక్తులు స్వామివారిని ప్రశాంత వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని అన్నారు. తూర్పు నుండి పడమరకు ప్రవహించే నదులలో మాఘమాస స్నానాలు చేయడం వల్ల కలిగే ఆధ్యాత్మిక ప్రయోజనాలతో పాటు అడవులు, కొండల నుండి ప్రవహించే మోయతుమ్మెద వాగులో ఔషధ గుణాలు గల నీటిలో స్నానం చేయడం ఆ నీటితో పండగ సందర్భంగా వండే ప్రత్యేకమైన శాఖాహార వంటకం చిక్కుడుకాయ, టమాట, వంకాయ కూరను భుజించడం వలన ఆరోగ్యకరమైన అనేక ప్రయోజనాలు కలుగుతాయని ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.



## చిన్నారుల అవగాహనతోనే రహదారి భద్రత సాధ్యం

**-'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో బెజ్జంకి ఎస్సై సౌజన్య...**

**బెజ్జంకి జనవరి 17, మన వార్తా ప్రతినిధి** సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, రహదారి ప్రమాదాల నివారణే ధ్యేయంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' (అరైవ్ అలైవ్) కార్యక్రమంలో భాగంగా శనివారం బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి బెజ్జంకి పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బెజ్జంకి ఎస్ఐ సౌజన్య పాఠశాల విద్యార్థులకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రధాన రహదారిపై వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై బోయిని సౌజన్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోగలరని తెలిపారు. చిన్నతనం నుంచే పిల్లలకు రహదారి నిబంధనలపై అవగాహన ఉంటే, తమ తల్లిదండ్రులను ఇతరులను హెచ్చరించగలరని, తద్వారా సమాజంలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగంతో ప్రయాణించవద్దని, మైనర్స్ వాహనం నడపవద్దని , సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు పిల్లల ద్వారా వివరించారు. చిన్నారులు వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై శంకర్ రావు, పోలీస్ కానిస్టేబుల్ రవి,బెజ్జంకి పోలీసులు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## బెజ్జంకి మండలం సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా

**గూడెం గ్రామ సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్**



**బెజ్జంకి, జనవరి 17( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా గూడెం గ్రామ సర్పంచ్ శ్రీ గూడెల్లి శ్రీకాంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు పులి రమేష్. గూడెల్లి శ్రీకాంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ కి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ కి,బెజ్జంకి మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి కి , బెజ్జంకి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ లకు, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. గ్రామాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని సర్పంచుల అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.

## జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**మంచిర్యాల, జనవరి 17 (మన వార్త ప్రతినిధి):**జనవరి 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో నా భారత్ – నా ఓటు అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతర శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈవిఎం, వివి ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో జనవరి 25వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలని తెలిపారు.

## వికె కోల్ మైన్ ను సందర్శించిన డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17( మనవార్త ప్రతినిధి)** సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వికె కోల్ మైన్ ను సందర్శించారు. వారు వికె కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షించారు. ఈ సందర్శన సందర్భంగా, కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి డిస్పాచ్ వివరాలను ఏరియా జిఎం ఎం. షాలేం రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎం తో ప్రాజెక్ట్ ఆఫీసర్ వికె కోల్ మైన్ ఎంవి నరసింహారావు, మేనేజర్ రామచంద్ర మురళి ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ఖరారు



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 17 (మన వార్త ప్రతినిధి):**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూరు మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళ, జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి...

**-అందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా కృషి చేయాలి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి** జిల్లాలో డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో మాదక ద్రవ్యాల నిరోధక కార్యక్రమంలో భాగంగా ఏ.ఎస్పీ రాహుల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించచారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను గురించి ప్రజలకు తెలియ పరచాలన్నారు. గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు తమ పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. యువత మాదక ద్రవ్యాల వాడకుండా గ్రామాలలో , పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ , జిల్లా సంక్షేమ అధికారి నర్సింహా రావు , వైద్య శాఖ అధికారి డా.మనోహర్ , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని చర్యలు చేపట్టాలి...

**-బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు...**
**-గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల ద్వారా మరణాల సంఖ్య తగ్గింది...**
**-యాదాద్రి భువనగిరి జిల్లాకలెక్టర్ హనుమంతరావు...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి.** శనివారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో జిల్లాలో రోడ్డు భద్రతా పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రోడ్డు ప్రమాదంలో మరణాల సంఖ్య తగ్గిందని , గత సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల వలన మరణించిన వారి సంఖ్య 204, ఉండగా ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల వలన 174 మంది మాత్రమే చనిపోవడం జరిగిందన్నారు. యాక్సిడెంట్ రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి వాటి పై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా రక్షణ నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్ సేఫ్టీ సమావేశాల్లో చర్చించిన అంశాలకు సంబంధించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏ ఎస్పీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గురించి వివరించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, రోడ్డు భవనాల శాఖ అధికారి సరిత, ఆర్ టి ఏ నర్సింహా,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి.** రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ఖరారు ప్రక్రియుని పారదర్శకంగా కలెక్టర్ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని భువనగిరి మున్సిపాలిటీ లోని 35 వార్డులు , ఆలేరు మున్సిపాలిటీ లోని 12 వార్డులు , యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లోని 12 వార్డులు , చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 20 వార్డులు , పోచంపల్లి మున్సిపాలిటీ లోని 13 వార్డులు , మోత్కూరు మున్సిపాలిటీ లోని 12 వార్డులకు రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగింది. మున్సిపాలిటీ లకు సంబందించి వార్డుల నిబంధనల రిజర్వేషన్ ప్రక్రియ ప్రకారం , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంత రావు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఆర్డివో లు, కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు



## యాదాద్రి భువనగిరి జిల్లాలో సర్పంచుల శిక్షణా తరగతులు...



**-నిర్మిత తేదీలలో ట్రైనింగ్ కు హాజరు కావాలి...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి.** తెలంగాణ పంచాయతీ శాఖ ఆదేశానుసారంతో యాదాద్రి భువనగిరి జిల్లా యందు సర్పంచులు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనైనది. కావున సంబంధించిన సర్పంచులు నిర్మిత తేదీలలో ట్రైనింగ్ కు కచ్చితంగా హాజరు కావాలని ఇచ్చిన తరగతులలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి హనుమంతరావు తెలిపారు. ఈ కింద చూపిన విధంగా బ్యాచులుగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే శిక్షణ తరగతులను జిల్లాలో స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ (ఎస్ ఆర్ టి ఆర్) జలాల్పూర్ (గ్రా) , భూదాన్ పోచంపల్లి (మం) యాదాద్రి భువనగిరి జిల్లా నందు హాజరు కావాల్సిందిగా కోరమైనది. తేదీ: 19.01.2026 నుండి 23.01.2026 వరకు బ్యాచ్ నెంబర్ 1 & 2 వలిగొండ , భూదాన్ పోచంపల్లి తుర్కపల్లి తేది 03.02.2026 నుండి 07.02.2026 వరకు బ్యాచ్ 1 & 2 బొమ్మలరామారం , అడ్డగూడూరు , ఆలేరు , రామన్నపేట. తేది 09.02.2026 నుండి 13.02.2026 వరకు బ్యాచ్ 1 & 2 భువనగిరి , మోత్కూర్ , రాజాపేట , యాదగిరిగుట్ట తేది 17.02.2026 నుండి 21.02.2026 వరకు బ్యాచ్ 1 & 2 బీబీనగర్ , చౌటుప్పల్ , నారాయణపూర్ తేది 24.02.2026 నుండి 28.02.2026 వరకు బ్యాచ్ 1 గుండాల , మోటకొండూర్ , ఆత్మకూరు ఈ విధంగా ట్రైనింగ్ లు ఉంటాయని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.

## నార్సింగిలో ఎంపీడీవో ఆధ్వర్యంలో ఘనంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ



**నార్సింగి జనవరి 17( మన వార్త ప్రతినిధి)**ప్రభుత్వం క్రీడారంగం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని నార్సింగి ఎంపీడీవో ప్రీతి రెడ్డి అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసానికి కీలకంగా దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ముఖ్యమంత్రి పేరిట సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నదన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నార్సింగి పట్టణంలో సీఎం కప్ జ్యోతి ర్యాలీని నిర్వహించారు. సీఎం కప్ మండల చైర్మన్గా వ్యవహరిస్తున్న ఎంపీడీవో ప్రీతి రెడ్డి జ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ నార్సింగి పురవీధుల గుండా సాగింది. సీఎం కప్ క్రీడా పోటీలు ఈ నెల 17 నుండి 22 వరకు గ్రామపంచాయతీ స్థాయిలో, ఈ నెల 28 నుండి 31 వరకు మండల స్థాయిలో, ఫిబ్రవరి 3 నుండి 5 వరకు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 9 నుండి 12 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహసీల్దార్ గ్రేసీ బాయ్, గ్రామ సర్పంచ్ సుజాత మల్లేశం గౌడ్, నార్సింగి ఎంఈఓ గంగాబాయ్, ఎస్సై సృజన, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రవిచందర్, నార్సింగి మండల సీఎం కప్ క్లస్టర్ ఇంచార్జ్ పి.డి. అశోక్ , ఉపాధ్యాయులు పూర్ణచంద్రరావు ,రామకృష్ణ, దీప ,పల్లవి ,స్వప్న, పుష్పలత, వెంకటేశం ,శివ రాములు,తదితరులు పాల్గొన్నారు.

## చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి...



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిది.**చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం రోజు భువనగిరి మండలం హనుమపురం గ్రామంలో పూర్తి అయినా ఇందిరమ్మ ఇంటిని సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ వివిధ దశలో పూర్తయిన వరకు డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. మిగిలి ఉన్న పనులు కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారుల ఇంటిలోని స్థితి గతులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ అభివృద్ధికి కృషి



**వేములవాడ, జనవరి - 17 (మన వార్త)** వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలో రూ. 80 లక్షలతో అసంపూర్తిగా ఉన్న షాదీఖానా నిర్మాణ పనులకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని,పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న షాదీఖానా నిర్మాణానికి రూ.80 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులు సరిపోకపోతే అదనపు నిధులు మంజూరు చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. అన్ని ఫంక్షన్లకు ఎంతో ఉపయోగం వేములవాడ లో షాదిఖానా నిర్మాణంతో ముస్లిం కుటుంబాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఫంక్షన్ హాల్ నిర్మాణంతో ఖర్చులు ఆదా అవుతాయని వివరించారు. వాటిని మీ పిల్లల భవిష్యత్తు అవసరాలకు వినియోగించాలని సూచించారు. పిల్లలందరికీ ఉన్నత చదువులు చెప్పించాలని, వారు ఉద్యోగాలు సాదించిన తరువాత నిర్ణీత వయసు వచ్చిన వారికి పెండ్లి చేయాలని సూచించారు. పిల్లలందరూ చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, మంచి ఉద్యోగాలు, వివిధ రంగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీటీఏడీఏ పనుల్లో వేగం పెంచాలి



**వేములవాడ, జనవరి 17 (మన వార్త )**వీటీఏడీఏ పనుల్లో వేగం పెంచాలని, శివరాత్రి జాతరలోగా పూర్తి చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీటీఏడీఏ ఆధ్వర్యంలో వేములవాడ లో చేపట్టిన పనులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ముందుగా వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి చౌరస్తా మార్గంలో వీటీఏడీఏ నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులపై ఇంచార్జి కలెక్టర్ ఇప్పటికే ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించగా, నేడు క్షేత్ర స్థాయిలో రోడ్డు పనులను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణంతోపాటుగా మురుగు కాలువల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం పనులు శివరాత్రి జాతరలోగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత పాటిస్తూ, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ ప్రధాన రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలి వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయ వరకు రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయ వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. రోడ్డు వెంట కాలినడకన వెళ్లి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రధాన రోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విస్తరణ పనులు, అభివృద్ధి పనులపై ప్రతి రెండు రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. శివరాత్రి లోగా మెజార్టీ పనులు పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గుడి చెరువు బండ్ పార్క్ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ గుడి చెరువును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఆలయ గుడి చెరువు వద్ద టూరిజం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. చెరువు ప్రవేశ ద్వారం నుంచి మొదలు చివరి వరకు ఏర్పాటు చేసిన విగ్రహాలు, విద్యుత్ దీపాలు, మొక్కలు, ఫౌంటెన్ అన్నింటినీ కాలినడకన తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పనికి సంబంధించి మ్యాప్ లు పరిశీలించి, క్షేత్రస్థాయిలో చేసిన పనులను చూసి అధికారులకు పలు సూచనలు చేశారు. తుది దశ పనులను వేగంగా పూర్తి చేసి పట్టణ ప్రజలు, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నాంపల్లి గుట్ట పై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గుట్ట త్వరలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నాంపల్లి గుట్టపై ప్రసాదం కౌంటర్ సమీపంలో పనులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. పనుల పురోగతి పరిశీలించి.. జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భక్తులకు ఆహ్లాదం పంచేందుకు పనులు.. అలాగే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానాన్ని, ఇతర పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ర్యాంప్ ఏర్పాటు చేయాలని, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, పబ్లిక్ హెల్త్ డీఈ వరుణ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, టీపీఓ అన్సార్ ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు. టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు స్థలాలు పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్....



**చందుర్తి/ వేములవాడ రూరల్, జనవరి - 17 (మన వార్త)**వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు స్థలాలు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి, చందుర్తిలో వేర్ హౌస్ గోదాం కోసం, మర్రిపల్లి గ్రామంలో రైతు విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి, వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి వద్ద బీసీ భవన్ నిర్మాణానికి రెవెన్యూ అధికారులతో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థలాలు పరిశీలించారు. ఆయా గ్రామాల్లో స్థలాలకు సంబంధించిన నక్షాలు పరిశీలించి.. అధికారులతో చర్చించారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్లు భూపతి, అబూబాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కోటి 30 లక్షలు మంజూరు

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ డివిజన్ సంఘం నాయకులు...**



**వేములవాడ జనవరి 17 (మన వార్త)**వేములవాడ డివిజన్ కేంద్రంలో భారత రత్న, ఆధునిక భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనం నిర్మాణానికి గాను రూ.1 కోటి 30 లక్షలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ మరియు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను అంబేద్కర్ సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ నాయకులు ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించి, స్వీట్లు పంచుతూ, పటాసులు కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి రోజున ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, అతి తక్కువ సమయంలోనే నిధులు మంజూరు చేయించి అంబేద్కర్ భవనం నిర్మాణానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేములవాడ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే క్రీడలకు ప్రోత్సాహం




**రాజన్న సిరిసిల్ల, జనవరి - 17 (మన వార్త)** విద్యార్థి దశ నుంచే క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సీఎం కప్ పోటీల ప్రారంభం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి ప్రారంభించారు. అంబేద్కర్ చౌక్ నుంచి నేతన్న విగ్రహం వరకు విప్, ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒలింపిక్స్ లో దేశం నుంచి ఎక్కువ సంఖ్యలో పతకాలు సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రజా ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. సీఎం కప్ పేరిట రాష్ట్రంలోని గ్రామ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. వివిధ క్రీడ విభాగాల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుంచి షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహిస్తుందని వివరించారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు, శిక్షణ అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తుందని, యువత, విద్యార్థులకు ఉత్తమ శిక్షణ, ఉపాధి కల్పించే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామపంచాయతీ లెవల్లో ఈ నెల 17 నుంచి 22 వ తేదీ వరకు, మండల, మున్సిపాలిటీ జోనల్ లెవెల్ లో ఈ నెల 28 నుంచి 31 వరకు, జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 9 నుండి 12వ తేదీ వరకు, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 20 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ జనవరి 17 (మన వార్త)**వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని అర్హులైన 59 మందికి,పట్టణ పరిధిలోని అర్హులైన 42 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు..

## భారత కేంద్ర సాయుధ పోలీస్ బలగాలకు ఎంపిక అయిన యువ ఫౌండేషన్ అభ్యర్థులు



**వేములవాడ జనవరి 17 (మన వార్త)** రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది కేంద్ర బలగాలు అయిన సి ఐ ఎస్ ఎఫ్ కి వేములవాడ కి చెందిన రాహుల్, బోయినపల్లి కి చెందిన నిఖిల్ ఎస్ ఎస్ బి కి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ రాజశేఖర్ మాట్లాడుతూ దేశ సేవ కు ముందుకు రావటం దేశ పౌరుని ప్రథమ కర్తవ్యం అని ఉద్యోగాలు పొందిన యువకులు చాలా కష్టపడి ఉద్యోగం పొందారు అని, యువతకు నా వంతు సహకారం అందిస్తూ దేశ సేవకోసం యువకులను తీర్చి దిద్దటం నాకు ఎంతో ఆనందం కలిగిస్తుంది అని భవిష్యత్తు లో మరికొంత మంది ని దేశ సేవకు పంపించి తల్లి తండ్రుల ఋణం మరియు దేశం ఋణం తీర్చుకుంటాను అని తెలిపారు.

## జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ గా డాక్టర్ రమేష్..



**జమ్మికుంట, జనవరి 17( మన వార్త (ప్రతినిధి):**జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ గా డాక్టర్ రమేష్ ను నియమిస్తూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ గా చేసిన సేవలను గుర్తించి మరొసారి సూపరిండెంట్ బాధ్యతలు అప్పగించడం పట్ల డాక్టర్ రమేష్ సంతోషం వ్యక్తం చేశారు. దీనితో మరింత బాధ్యతలు పెరిగినట్లు,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిని మధ్యతరగతి ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తానని,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు.

## హుజురాబాద్ జిల్లా సాధనకు అఖిలపక్షం నిరాహార దీక్ష.



**జమ్మికుంట/హుజురాబాద్,జనవరి 17 (మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్ జిల్లా సాధన సమితి జేఏసి ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అఖిలపక్ష ఆధ్వర్యంలో శనివారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ కేంద్రంగా జిల్లా సాధన కోసం ఈ ప్రాంత ప్రజలు 2011 నుండి ప్రభుత్వాన్ని అధికారులను నాయకులను కోరుతున్నారని అన్నారు. 14 మండలాలతో కూడిన హుజురాబాద్ జిల్లా ను ఏర్పాటు చేయాలని గతంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ కమిటీకి దరఖాస్తు చేశారని అన్నారు. గత ప్రభుత్వం జిల్లాల ఏర్పాటు సమయంలో అనేక ఉద్యమాలు ఈ ప్రాంత ప్రజలు నిర్వహించారని అన్నారు. హుజురాబాద్ ప్రాంతానికి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. హుజురాబాద్ జిల్లాను పివి పేరుతో ఏర్పాటు చేయాలని అనేక సార్లు వివిధ వేదికల వద్ద డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఇటీవల రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాసనసభలో జిల్లాలను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు ప్రకటించారని, దానికి అనుగుణంగా ప్రజల ఆకాంక్షకు మేరకు హుజురాబాద్ ను జిల్లాగా చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సైతం హుజురాబాద్ ను జిల్లా చేస్తామని పెట్టారని, జమ్మికుంట ఎన్నికల బహిరంగ సభలో అప్పటి పిసిసి అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. హుజురాబాద్ ను జిల్లాగా ప్రకటించడం వల్ల ఈ ప్రాంతంలోని 14 మండలాలు ప్రయోజనం పొందుతాయని అన్నారు. హుజురాబాద్ జిల్లా ఏర్పాటు కోసం అన్ని రాజకీయ పార్టీలు, ఈ ప్రాంత మేధావులు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్తులు ఐక్యంగా జేఏసీగా ఏర్పడి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షను గుర్తెరిగి జిల్లా ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కోరారు. హుజురాబాద్ జిల్లా సాధన కోసం అఖిలపక్ష ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహార దీక్షను శనివారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సందర్శించి వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. రాజకీయాలకతీతంగా హుజురాబాద్ జిల్లా సాధన కోసం జేఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, జిల్లా ఏర్పాటు చేయడమే కాకుండా దీనికి పివి పేరు పెట్టడానికి సహకరిస్తానని ప్రణవ్ అన్నారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసి కన్వీనర్ భీమోజు సదానందం, ముక్కెర రాజు, బండ శ్రీనివాస్, పొడిశెట్టి వెంకట్రాజశీ, పి. ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం ,కేసరి మధుకర్ రావు , చింత శ్రీనివాస్, కాలిక్ హుస్సేన్ , చందుపట్ల జనార్ధన్, మారేపల్లి సుశీల, కేతిరెడ్డి నరసింహారెడ్డి, సబ్బని శివాజీ,సొల్లు బాబు, వేల్పుల ప్రభాకర్, పులి జగన్నాథం, సాదుల రవీంద్రబాబు, సందెల వెంకన్న,లతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## వేములవాడలో మాఘ అమావాస్య జాతర ఏర్పాట్లపై ఈవో సమీక్ష...



**వేములవాడ జనవరి 17 (మన వార్త)**కొనరావుపేట మండలం మామిడిపల్లి శ్రీ సీతారాముల స్వామి దేవస్థానంలో జనవరి 18న జరిగే మాఘ అమావాస్య జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవో ఎల్. రమాదేవి సమీక్ష నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు, తాగునీరు, క్యూలైన్లు మరియు పార్కింగ్ సదుపాయాల్లో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని అధికారులను ఆదేశించారు.ఎఅలాగే రాబోయే మహా శివరాత్రి, సమ్మక్క-సారలమ్మ జాతరలను పురస్కరించుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.

## కొండమడుగు సర్పంచ్ ను పరామర్శించిన ఈటెల రాజేందర్, ఏనుగు సుదర్శన్ రెడ్డి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 17, మనవార్త.**కొండమడుగు గ్రామంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్‌గా ఘన విజయం సాధించి ఇటీవలే ప్రమాణస్వీకారం చేసిన పాండురంగం, ప్రమాదవశాత్తు తలకు తీవ్ర గాయం కావడంతో బ్రెయిన్ సర్జరీ చేయించుకొని ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి యశోద హాస్పిటల్‌ను సందర్శించి సర్పంచ్ పాండురంగం ని పరామర్శించారు. వైద్యులను సంప్రదించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్న నాయకులు, పాండురంగం త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# మేడారం ట్రస్ట్ బోర్డులో నేతకానీ కులస్థులకు చోటు

**-మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్స్ సభ్యురాలిగా జనగాం గంగలక్ష్మి ప్రమాణస్వీకారం...**
**-వనదేవతల జాతర కమిటీలో తమకు స్థానం కల్పించినందుకు నేతకానీ కులస్థులు ఆనందం వ్యక్తం చేశారు...**



**ములుగు జనవరి 17 మనవార్త** మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్స్ కమిటీలో సభ్యురాలిగా జనగాం గంగలక్ష్మి నేతకానీ నియమించారు.ఆదివాసీల అతిపెద్ద మహా కుంభమేలా శ్రీ మేడారం సమ్మక్క సారాలమ్మ జాతర 2026 మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్స్ కమిటీ సభ్యురాలిగా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన నేతకానీ కులస్థురాలు అయినా జనగాం నరేష్ సతీమణి జనగాం గంగలక్ష్మి ని మేడారం గ్రామంలో మంత్రి సీతక్క సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు.జనగాం గంగలక్ష్మిని కాంగ్రెస్ పార్టీ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండి. అప్సర్ షాషా,మండల ఇంచార్జి జాడి రాంబాబు సన్మానించి అభినందనలు తెలిపారు.నేతకానీ కులస్థులను మేడారం జాతర ట్రస్ట్ బోర్డు డైరెక్టర్స్ కమిటీ సభ్యులుగా మంత్రి సీతక్క నియమిచడంతో తెలంగాణలో ఉన్న నేతకానీ కులస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీవారికి ఘనంగా వసంతోత్సవం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి / 17 /** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రోజు ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామికి మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్ప మాలలతో శోభాయ మానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు శ్రీవారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధానార్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. నేటి సాయంకాలం ఆలయ తిరుమాడ వీధుల్లో స్వర్ణ గిరీష్యుని ఊరేగించారు. శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి నక్షత్ర మంగళహారతులను సమర్పించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన మాజి కౌన్సిలర్..




**జమ్మికుంట, జనవరి 17( మన వార్త (ప్రతినిధి):**సొంత ఖర్చులతో మాజి కౌన్సిలర్ పొనగంటి రాము విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. మోత్కులగూడెం లోని శ్మశాన వాటిక రాత్రి వేళలో అంత్యక్రియలు చేయడానికి ఏలాంటి ఇబ్బంది కలగకుండా వెలుతురు ఎక్కువగా ఉండేలా రూ 10 వేల స్వంత ఖర్చులతో 9వ వార్డు మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.సేవాభావంతో చేసిన పనులు గ్రామాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని మోత్కులగూడెం వాసూలు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## హుజూరాబాద్ లో యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్..



**జమ్మికుంట/హుజూరాబాద్,జనవరి17( మన వార్త (ప్రతినిధి):**రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు సరైన అవకాశాలు లభిస్తున్నాయని,యూత్ కాంగ్రెస్ లో గతంలో పని చేసినవాళ్లు మంచి పదవుల్లోకి వెళ్లారని హుజూరాబాద్ లో కూడా కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పని చేస్తే పదవులు వాటంతట అవే వస్తాయని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో హుజూరాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ అధ్యక్షతన జరిగిన రివ్యూ మీటింగ్ కి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి,హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు అనంతరం పట్టణంలోని రాజీవ్ గాంధీ,అంబేద్కర్ విగాహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందని,హుజూరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జ్ రోషిణి,ఉపాధ్యక్షుడు థామస్,జిల్లా ఇంచార్జి జవహర్,జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్,5 మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఖరారైన మున్సిపల్ రిజర్వేషన్లు..




**జమ్మికుంట, జనవరి 17( మన వార్త (ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మెన్ పదవికి ఎస్సి జనరల్ గా కేటాయిస్తూ అలాగే 30 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ల ప్రక్రియను అధికారులు అధికారికంగా ఖరారు చేసి శనివారం విడుదల చేశారు. ఎస్సి జనరల్ కేటగిరీకి కేటాయించడంతో ఆయా వర్గాలలో ఆనందాలు అవదులు దాటాయి.ఎస్టీ సామాజిక వర్గానికి ఒకటి 18 వ వార్డుకు కేటాయించగా,ఎస్సి సామాజిక వర్గానికి ఆరు( 5,10,24 వార్డులకు మహిళా -8,16,17 వార్డులకు జనరల్) కేటాయించగా, బీసీ సామాజిక వర్గానికి 8 ( 1,6,12,26 వార్డులకు మహిళా - 11,21,28,29 వార్డులకు జనరల్) కేటాయించగా జనరల్ మహిళా కేటగిరీకి 8 ( 2,3,13,14,15,20,22,25 వార్డులకు) కేటాయించారు.జనరల్ గా 7 (4,7,9,19,23,27,30 వార్డులకు కేటాయించారు.ఎట్టకేలకు రిజర్వేషన్లు ప్రక్రియ పూర్తి కావడంతో ఆశావాహులు పోటీ చేస్తున్నట్లు వాట్సాప్ గ్రుపులలో పోస్టులు చేస్తూ వార్డులలో పర్యటిస్తూ ఓటర్లను ప్రసన్నం చేస్తున్నారు.రిజర్వేషన్ల ప్రకటనలో రాజకీయం ఒక్కసారిగా హిటెక్కింది.ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక పై కసరత్తు ప్రారంభించారు.వార్డులలో పోటీకి అభ్యర్థులు పోటాపోటీ పడనున్నారు. ఈ సారి స్వతంత్రుల పోటీ ఎక్కువగా ఉంటాయని అభిప్రాయాలు వెలువడుతున్నాయి.

## సంక్రాంతి సంబరం బాక్సాఫీస్‌కి పండుగే..



**హైదరాబాద్** 2026 సంక్రాంతి టాలీవుడ్‌కు అసలైన బంగారు పండుగలా మారింది. ఏకంగా ఐదు భారీ సినిమాలు ఒకేసారి విడుదల కావడంతో థియేటర్లు కళకళలాడుతున్నాయి. ప్రేక్షకుల రద్దీతో టికెట్లకు డిమాండ్ పెరిగి, బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురుస్తోంది. స్టార్ హీరోల క్రేజ్, యూత్ ఎంటర్‌టైన్మెంట్, ఫ్యామిలీ వినోదం కలిసి ఈసారి సంక్రాంతిని రికార్డు స్థాయికి తీసుకెళ్లాయి. ఇప్పటివరకు మొత్తం వసూళ్లు 500 కోట్లకు పైగా చేరడం సినీ వర్గాల్లో సంచలనంగా మారింది.ప్రభాస్ హీరోగా వచ్చిన రాజా సాబ్ చిత్రం జనవరి 9న విడుదలై మొదటి వారంలోనే సుమారు 238 కోట్ల వసూళ్లను రాబట్టింది. మిశ్రమ స్పందన ఉన్నప్పటికీ ప్రభాస్ అభిమానుల క్రేజ్ సినిమాను ముందుకు నడిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు చిత్రం ఫ్యామిలీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. కేవలం 5 రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల మార్కును దాటింది. దేశీయంగా కూడా సుమారు 120 కోట్ల గ్రాస్ సాధించింది.మాస్ రాజా రవితేజ నటించిన భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్రం తీవ్ర పోటీ మధ్య కూడా నిలదొక్కుకుంటోంది. మొదటి 4 రోజుల్లోనే సుమారు 8.60 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. యువ హీరో నవీన్ పోలిశెట్టి నటించిన అనగనగా ఒక రాజు చిత్రం యూత్ మరియు కుటుంబ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. విడుదలైన 3 రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సుమారు 42 కోట్ల గ్రాస్ సాధించింది.శర్వానంద్ నటించిన నారి నారి నడుమ మురారి చిత్రం తక్కువ థియేటర్లలో విడుదలైనా మౌత్ టాక్‌తో ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తోంది. మొదటి 3 రోజుల్లో సుమారు 5.8 కోట్ల గ్రాస్ వసూలు చేసి స్థిరంగా ముందుకెళ్తోంది. మొత్తం మీద ఐదు సినిమాల కలిపి వసూళ్లు 500 కోట్లకు పైగా చేరడం టాలీవుడ్ చరిత్రలో అరుదైన ఘనతగా నిలుస్తోంది. థియేటర్లు తక్కువగా ఉన్నప్పటికీ మంచి కథా బలం ఉన్న సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## 45 ఏళ్ల వయసులో సంచలనం..



**మెల్‌బోర్న్** టెన్నిస్ ప్రపంచంలో అరుదైన ఘనతను వీనస్ విలియమ్స్ సాధించబోతోంది. 45 ఏళ్ల వయసులో గ్రాండ్ స్లామ్ టోర్నీలో పాల్గొనే తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించనుంది. ఆదివారం ప్రారంభం కానున్న ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీలో ఆమె బరిలోకి దిగేందుకు సిద్ధమైంది. ఇంత వయసులో మహిళల సింగిల్స్ విభాగంలో ఇప్పటివరకు ఎవరూ పోటీపడకపోవడం విశేషంగా మారింది.ఐదు సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ ఈ టోర్నీలో ఆడే అవకాశం వీనస్‌కు లభించింది. ప్రత్యేక ఆహ్వానం ద్వారా ఆమెకు ఈ అవకాశం కల్పించారు. 1998లో 17 ఏళ్ల వయసులో తొలిసారి ఈ టోర్నీలో అడుగుపెట్టిన వీనస్ నాలుగోసారి పాల్గొన్నప్పుడు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. గత ఏడాది అమెరికా ఓపెన్‌లో కూడా ఆమె తిరిగి గ్రాండ్ స్లామ్ మ్యాచ్ ఆడి అభిమానులను ఆకట్టుకుంది.ఏడు గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచిన వీనస్ ప్రస్తుతం 576 ర్యాంక్‌లో కొనసాగుతోంది. ఈ ఏడాది న్యూజిలాండ్ మరియు హోబార్ట్ వార్మప్ టోర్నీల్లో ఆమె పరాజయం పాలైనా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో విజయం సాధిస్తే రెండో రౌండ్‌లో మూడో సీడ్ ఆటగాడితో తలపడాల్సి ఉంటుంది. వయసును లెక్కచేయకుండా పట్టుదలతో ముందుకు సాగుతున్న వీనస్ ప్రయాణం యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

## ధురంధర్ భామతో గుణశేఖర్ సంచలనం..




**హైదరాబాద్** టాలీవుడ్ స్టార్ దర్శకుడు గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందుతున్న సామాజిక కథా చిత్రం యుఫోరియా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించిన ముందస్తు దృశ్యాలను నేడు హైదరాబాద్‌లో నిర్వహించిన భారీ కార్యక్రమంలో చిత్ర బృందం అధికారికంగా ఆవిష్కరించింది. ఇటీవల ధురంధర్ చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న సారా అర్జున్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో కనిపించడం విశేషంగా మారింది.సమాజంలో యువతను పట్టిపీడిస్తున్న మత్తు పదార్థాల సమస్యలు, నేరాల నేపథ్యంలో ఈ చిత్రాన్ని గుణశేఖర్ చాలా తీవ్రతతో తెరకెక్కించినట్లు ముందస్తు దృశ్యాల ద్వారా స్పష్టమవుతోంది. నేటి సమాజంలో మత్తు ప్రభావంతో యువత తమ జీవితాలను ఎలా దారి తప్పిస్తున్నారో హృదయాన్ని తాకే విధంగా ఈ చిత్రంలో చూపించబోతున్నారు. వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టేలా కథ సాగుతుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఈ చిత్రంలో సారా అర్జున్‌తో పాటు భూమిక చావ్లా, గౌతమ్ వాసుదేవ్ మీనన్, నాజర్, ఆదర్శ్ బాలకృష్ణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ నిర్మాణ సంస్థపై నీలిమ గుణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంగీతాన్ని కాలభైరవ అందిస్తున్నారు. వైవిధ్యమైన మానసిక ఉత్కంఠ కథగా రూపొందుతున్న ఈ చిత్రం ఫిబ్రవరి 6న చిత్రమందిరాల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ చారిత్రక చిత్రాలకు పేరు తెచ్చుకున్న గుణశేఖర్ ఈసారి భిన్నమైన ప్రయోగంతో ప్రేక్షకులను ఎంతగా మెప్పిస్తారో చూడాలి.

## మహాకాలుడి సన్నిధిలో కోహ్లీ, కుల్దీప్..



**ఉజ్జయిని** ఉజ్జయినిలోని మహాకాలేశ్వరుడి ఆలయంలో టీమిండియా క్రికెటర్లు భక్తిభావంతో దర్శనం చేసుకున్నారు. విరాట్ కోహ్లీ, కుల్దీప్ యాదవ్‌తో పాటు మరికొందరు ఆటగాళ్లు తెల్లవారుజామున 4 గంటలకు జరిగిన భస్మహారతి సేవలో పాల్గొన్నారు. నంది మందిరంలో కూర్చొని ప్రత్యేక పూజల్లో భాగమయ్యారు. పూజారులు వారి నుదుటిపై తిలకం దిద్దగా భక్తిశ్రద్ధలతో శివనామస్మరణ చేశారు. ఈ సందర్భంగా టీమిండియా ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కూడా ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కొంతసేపు మహాకాలుడి సన్నిధిలో ధ్యానం చేస్తూ శాంతంగా గడిపారు. భస్మహారతి సమయంలో శివనామస్మరణతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.రేపు ఇండోర్‌లో జరగనున్న మూడో వన్డే మ్యాచ్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆటగాళ్లు దైవ ఆశీస్సులు తీసుకున్నారు. మహాకాలుడి దర్శనం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని కుల్దీప్ తెలిపారు. విరాట్ కోహ్లీ జై శ్రీ మహాకాల్ అంటూ శివుడిపై తన భక్తిని వ్యక్తం చేశారు. దేవుని ఆశీస్సులతో జట్టు మంచి ప్రదర్శన చేయాలని వారు ప్రార్థించారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# 23 వ వార్డు కౌన్సిలర్ రేసులో కండెం వంశికృష్ణ..

-ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా...
-ప్రజా సేవ చేయడానికి వస్తున్న జర్నలిస్ట్ వంశీకృష్ణ...
-ప్రజలు ఆశీర్వదిస్తే తప్పకుండా విజయం సాధిస్తా సేవకుడిగా అందుబాటులో ఉంటా...



**జమ్మికుంట, జనవరి 17( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని 23వ వార్డు నుండి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని వార్డు ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే వార్డు రూపురేఖలు మార్చి అభివృద్ధి చేస్తానని వైశ్య బిడ్డ కండెం వంశీ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి ప్రజల ఆశీర్వాదంతో గెలిస్తే నిస్వార్ధంగా సేవ చేస్తూ నాయకుడిగా కాకుండా సేవకుడి గా పని చేస్తానని వంశీ తెలిపారు. ఒక జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై అవగాహన ఉందని 23వ వార్డు ప్రజలు ఆశీర్వదిస్తే తప్పకుండా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. రిజర్వేషన్ అనుకూలిస్తే బరిలో ఉంటానని ప్రజలు ఆశీర్వదించి ఆదరించాలని ఆయన కోరారు. పైసలకు ప్రలోభాలకు లొంగకుండా నాయకుడిగా సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజాసేవ చేయడంలోనే పూర్తి సమయం కేటాయిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## శ్రీ భగవద్గీత జ్ఞానమందిరం లో సామూహిక శ్రీ క్రిష్ణ వైభవ వ్రతం...



**జమ్మికుంట, జనవరి 17(మనవార్త )**సంక్రాంతి పండుగ సందర్భంగా జమ్మికుంటలోని శ్రీ భగవద్గీత జ్ఞానమందిరం లో సామూహిక శ్రీ క్రిష్ణ వైభవ వ్రత కార్యక్రమంలో మహిళ భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమానంతరం భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదంఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు శ్రీ భగవద్గీత జ్ఞానమందిరం కమిటీ వారు భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మళ్లీ తగ్గిన బంగారం ధరలు..



**హైదరాబాద్** బంగారం వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి మరోసారి ఊరట లభించింది. కిందటి రోజుతో పోలిస్తే దేశీయంగా ధరలు తగ్గుముఖం పట్టాయి. వరుసగా రెండో రోజు బంగారం ధరలు పడిపోవడంతో వినియోగదారులు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో కూడా ధరలు స్వల్పంగా తగ్గడం దీనికి ప్రధాన కారణంగా నిపుణులు చెబుతున్నారు. భారతీయులకు బంగారం అంటే ప్రత్యేకమైన అభిమానం ఉంటుంది. ముఖ్యంగా పండుగలు వివాహాల సమయంలో బంగారానికి భారీ డిమాండ్ ఉంటుంది. అలంకరణతో పాటు పెట్టుబడిగా కూడా బంగారాన్ని ప్రజలు భావిస్తారు. ఇటీవల అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల వల్ల బంగారం ధరలు భారీగా పెరిగాయి. అయితే ఇప్పుడు ఆ గరిష్ఠ స్థాయిల నుంచి ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. హైదరాబాద్ మార్కెట్‌ను పరిశీలిస్తే ఇవాళ 22 క్యారెట్ల బంగారం ధర తులానికి 200 తగ్గి 131450కి చేరింది. కిందటి రోజు కూడా ఈ ధర 350 తగ్గడం గమనార్హం. అలాగే 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రాములకు 220 తగ్గి 143400 వద్ద ట్రేడవుతోంది. ముందు రోజు ఈ ధర 380 తగ్గింది. బంగారం బాటలోనే వెండి ధరలు కూడా తగ్గాయి. ఇవాళ కేజీ వెండి ధర 4000 తగ్గి హైదరాబాద్‌లో 306000 వద్ద కొనసాగుతోంది. అయితే గత కొన్ని రోజులుగా వెండి ధరలు భారీగా పెరగడం వినియోగదారులను ఆందోళనకు గురి చేసింది. కేవలం ఆరు రోజుల్లోనే దాదాపు 42000 వరకు పెరగడం గమనార్హం. అంతర్జాతీయంగా ధరలు తగ్గడం, పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వల్ల రాబోయే రోజుల్లో కూడా ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కొనుగోలు చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే వీలుందని వ్యాపారులు సూచిస్తున్నారు.

# మాజి కౌన్సిలర్ సారంగం దశదినకర్మ...



**జమ్మికుంట, జనవరి 17( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ 7వ వార్డు మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం ఇటీవల మృతి చెందగా ఆయన దశదినకర్మ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెసు పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ హాజరై చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో భారీ చేరికలు..

-మేయర్ పీఠం కైవసం చేసుకుంటాం...
-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు...
-కాంగ్రెస్ లో మాజీ కార్పొరేటర్ సుదగొని మాధవి కృష్ణ గౌడ్ చేరిక...



**కరీంనగర్,జనవరి17( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకు భారీగా చేరికలు సాగుతున్నాయని కరీంనగర్ ప్రజల చూపు కాంగ్రెస్ వైపే ఉన్నదని మేయర్ పీఠం కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో 19 వ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సుధ గోని మాధవి కృష్ణ గౌడ్ కాంగ్రెస్ లో చేరారు. వారికి రాజేందర్ రావ్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ ఈరోజు పెద్ద ఎత్తిన వెలిచాల ప్రజా కార్యాలయంలో దాదాపు 500 మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారని కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. వార్డుల్లో పర్యటించిన సందర్భంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నదని కాంగ్రెస్ వైపు ప్రజలంతా చూస్తున్నారని డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్లో చేరికలు చూసి బీఆర్ఎస్ బిజెపి నేతలకు చెమటలు పడుతున్నాయని దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని మండిపడ్డారు. టిఆర్ఎస్ బిజెపి నేతల అవినీతి వారికి శాపంగా మారిందని దీంతో కాంగ్రెస్ పార్టీకి లాబిస్తున్నదని కార్పొరేషన్ ఎన్నికల్లో విజయానికి మార్గం సుగమైయిందని రాజేందర్రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్ సుధగోని మాధవి, కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. రాజేందర్ అన్న నేతృత్వంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. టిఆర్ఎస్ బిజెపిని చిత్తూ చిత్తుగా ఓడిస్తామని పేర్కొన్నారు.

# యూపీఐకి షాక్ సిద్ధం..!




**న్యూఢిల్లీ** దేశవ్యాప్తంగా యూపీఐ వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రోడ్డు పక్కన చిన్న దుకాణాల నుంచి పెద్ద షాపింగ్ కేంద్రాల వరకు ప్రతిచోటా నగదు లేకుండానే చెల్లింపులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు యూపీఐ ద్వారా లావాదేవీలు పూర్తిగా ఉచితంగా సాగుతున్నప్పటికీ భవిష్యత్తులో ఛార్జీలు విధించే అవకాశం ఉందనే సంకేతాలు వెలువడుతున్నాయి. యూపీఐ సేవలను నిర్వహించేందుకు భారీ ఖర్చులు అవుతున్నాయని ఫిన్ టెక్ సంస్థలు చెబుతున్నాయి. సాంకేతిక మౌలిక సదుపాయాలు, సర్వర్ల నిర్వహణ, భద్రతా వ్యవస్థలు, మోసాల నివారణ, వినియోగదారుల సేవల కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయని వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు తగ్గడంతో ఈ భారాన్ని భరించడం కష్టమవుతోందని ఫోన్ పే, గూగుల్ పే వంటి సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 2023□24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం నుంచి 3900 కోట్ల రూపాయల ప్రోత్సాహకం లభించగా అది ఖర్చులకు సరిపోలేదని సంస్థలు చెబుతున్నాయి. 2024□25లో ఈ ప్రోత్సాహకం 1500 కోట్లకు తగ్గగా ప్రస్తుతం బడ్జెట్‌లో కేవలం 427 కోట్లు మాత్రమే కేటాయించారని పేర్కొంటున్నాయి. యూపీఐ ప్రస్తుత విధానం దీర్ఘకాలికంగా నిలకడగా ఉండదని పేమెంట్స్ రంగానికి చెందిన సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సబ్సిడీలు పెంచాలని లేదా వ్యాపారులపై స్వల్ప ఛార్జీలు విధించే వెసులుబాటు ఇవ్వాలని సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. చిన్న వ్యాపారులు, సామాన్య వినియోగదారులకు ఉచిత సేవలు కొనసాగించాలని, అయితే ఏడాదికి 10 కోట్లకు పైగా వ్యాపారం చేసే పెద్ద వ్యాపారుల నుంచి 0.25 నుంచి 0.30 శాతం వరకు ఛార్జీలు వసూలు చేయాలని ప్రతిపాదనలు ముందుకు వస్తున్నాయి. త్వరలో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఒకవేళ ఈ ప్రతిపాదనలు అమలైతే భవిష్యత్తులో యూపీఐ వినియోగదారులపై కూడా కొంత భారం పడే పరిస్థితి ఏర్పడవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.